13 మంది ఏఎస్ఐలకు ఎస్ఐగా ఉద్యోగోన్నతి

ఉద్యోగోన్నతి ఎస్ఐలతో రామగుండం సీపీ, అధికారులు

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 16 : రామగుండం పోలీసు కమిషనరేట్ పరిధిలో 13 మంది ఏఎస్ఐలకు ఎస్ఐగా రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు గురువారం కమిషనరేట్‌లో వారికి ఎస్ఐగా ర్యాంకు ఉద్యోగోన్నతి చిహ్నాంను అలకరించి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసుకు ఉద్యోగోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుందని, పెరిగి బాధ్యతతో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకం, గౌరవం పెంచేలా ఉండాలన్నారు. ఇక్కడ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహాలు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సుందర్‌రావు, రామగుండం పోలీసు కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు పోచలింగం ఉన్నారు.

పారదర్శకంగా వివరాలు సేకరించాలి

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్

పెద్దపల్లి, జనవరి 16 : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీకి గానూ పూర్తిస్థాయిలో లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు. గురువారం పట్టణంలో లబ్ధిదారుల వివరాల సేకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, ఈ నెల 26 నుంచి అమలయ్యే పథకాల లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా సేకరిస్తున్నామని, అందుకు గానూ ప్రతి వార్డుకు ఒక్క వార్డు ఆఫీసర్‌ని నియమించామని తెలిపారు. ఈ నెల 21, 22, 23 తేదీల్లో వార్డులవారీగా అన్ని వార్డుల్లో వార్డు ఆఫీసర్, వార్డు కౌన్సిలర్, వార్డు ప్రజల సమక్షంలో వార్డు సభ నిర్వహిస్తామని తెలిపారు. ఇక్కడ 14వ వార్డ్ కౌన్సిలర్ షాహిద సాబీర్ ఖాన్, వార్డ్ ఆఫీసర్ అశ్విత, మున్సిపల్ సిబ్బంది సతీష్, దిలీప్ ఉన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- స్టార్ టీంకు కేపీఎల్ ట్రోఫీ కైవసం

విజేత జట్టుకు కేపీఎల్ ట్రోఫీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

కోల్‌సిటీ, జనవరి 16 : క్రీడలతో సమాజంలో విలువైన స్థానం దక్కుతుందని, అందుకే స్థానిక యువతలో క్రీడలపై ఆసక్తి పెంచాలనే ఉద్దేశంతో ఏటా క్రమం తప్పకుండా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కోరుకంటి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు గురువారం నేటితో ముగిశాయి. ఈ మేరకు ముగింపు పోటీలు జనగామ శివారు క్రీడా మైదానంలో జరగగా, ట్రోఫీని స్టార్ టీం కైవసం చేసుకుంది. ఈ మేరకు విజేత జట్టుకు రూ. 20 వేల నగదు, రన్నర్ కింగ్స్ టీంకు రూ.10 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన బద్రిపల్లి జట్టుకు రూ.5 వేల బహుమతి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యం పెంచడమే కాకుండా సమాజంలో గుర్తింపు తీసుకవస్తుందన్నారు. క్రీడల్లో నైపుణ్యత ప్రదర్శిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొందడం సులువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత సరోజని, కుమ్మరి శ్రీనివాస్, జేవీ రాజు, టోర్నమెంట్ నిర్వాహకులు జేతేందర్, నాయకులు మారుతి, బొడ్డుపల్లి శ్రీనివాస్, తోకల రమేశ్, ఇరుగురాళ్ల శ్రావణ్, రవి, సంపత్, రమేశ్, జనగామ మహేందర్, అనిల్, తిరుపతి, వెంకన్న, రామరాజు, కిరణ్, సారయ్య, స్వప్న క్రీడాకారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ

నివాళులర్పిస్తున్న పుట్ట మధూకర్

మంథని రూరల్, జనవరి 16 : మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పాశికంటి వెంకటేశ్వర్లు మృతి చెందాడు. కాగా, గురువారం విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెంకటేశ్వర్లు మృత దేహం వద్ద నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులున్నారు.

వ్యవసాయ భూముల పరిశీలన

జ్యోతినగర్, జనవరి 16: రామగుండం మండలం మల్కాపూర్ గ్రామంలో రైతు భరోసా పథకంకు ఆమోదయోగ్యమైన వ్యవసాయ భూములను గురువారం అధికారులు పరిశీలించారు. ప్లాట్స్, షెడ్స్ నిర్మించిన భూమిని తొలగించాలని నిర్ణయించారు. అలాగే 18న రామగుండం మండలంలో 7 గ్రామాల్లో పరిశీలన జరుగుతుందని, రైతులు తప్పకుండా సహకరించాలని వ్యవసాయ అధికారి కోరారు.

టీ బ్రేక్ ఎత్తివేసే కుట్రలో భాగంగానే పని వేళల్లో మార్పు

వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 16 : సింగరేణి యాజమాన్యం టీ బ్రేక్ ఎత్తివేసే కుట్ర భాగంగానే పని వేళల మార్పు యత్నిస్తుందని సీఐటీయూ నాయకులు ఎస్ వెంకన్న అ న్నారు. గురువారం ఓసీపీ-3 సీహెచ్‌పీలో పని వేళల్లో మార్పు వ్యతిరేకిస్తూ వినతిపత్రం అందజేసి, మాట్లాడారు. నూరేండ్ల చరిత్ర గల సింగరేణిలో నాటి నుంచి నేటి వరకు ప్రస్తుతం ఉన్న పని వేళలతో కార్మికులు సంతోషంగా పని చేస్తున్నారని గుర్తుజేశారు. అలాంటి విధానాన్ని రద్దు చేసి, కొత్త పని వేళలను పెట్టే కుట్రలను విరమించుకోవాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సంతోష్, రవి పాల్గొన్నారు.

ఆర్జీ-3లో కార్మిక చట్టాల ఉల్లంఘన

గనుల శిక్షణ కేంద్రంలో అభ్యర్థులతో పూడిక పనులు

రామగిరి జనవరి 16 : ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌కు సంబంధించి గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో కార్మిక చట్టాల ఉల్లంఘనకు అధికారులు పాల్పడుతున్నట్టు కార్మికులు ఆరోపించారు. సెంటినరీకాలనీలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో శిక్షణలో చేరిన అభ్యర్థులచే మట్టి పూడిక పనులు చేయిస్తున్నారు. కొత్తగా సింగరేణి గనులో ఉద్యోగంలో చేరిన వారికి వివిధ కాంట్రాక్ట్ కంపెనీలో పని చేరిన వారికి గనుల వృత్తి శిక్షణ కేంద్రం (వీటీసీ) విధి నిర్వహణలో మెలుకువలు పాటించాల్సిన జాగ్రత్తలు, రక్షణ తదితర అంశలపై బోధించడం పవర్ ప్రజెంటేషన్ ద్వారా భారీ వాహనాలు, యంత్రాలు వద్ద పని చేసే సమయంలో అనుసరించాల్సి అంశాలపై వివరించాల్సి ఉంటుంది. సర్ఫేస్ శిక్షణ 11 రోజులు, అండర్ గ్రౌండ్ శిక్షణ 56 రోజుల పాటు శిక్షణ పొందుతారు. ఇందులో ఒకటి లేదా రెండు రోజులు ఆన్ డ్యూటీతో వారికి శిక్షణ పూర్తవుతుంది. ఇందు కోసం ప్రైవేట్ అభ్యర్థులు ముందుగా వీటీసీ కో సం రూ. 3వేల నుంచి 4 వేల వరకు ఆయా కాం ట్రాక్ట్ కంపెనీ ద్వారా చెల్లించడం జరుగుతుంది. గనుల విస్తర్ణలో భూములు కో ల్పోయిన నిర్వాసిత గ్రామాలకు చెంది న నిరుద్యోగ యువకులు సింగరేణిలో గల ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్‌లుగా, సెక్యూరిటీ గార్డ్‌లు, హెల్పర్‌లుగా చేరుతున్నారు. ఇదే అలుసు తీసుకున్న వృత్తి శిక్షణ కేంద్రంలో ని అధికారులు శిక్షణ ఇవ్వకుండా తమ తో మట్టి పనులు, గడ్డి చదును వంటి వెట్టి చాకరి పనులు చేయించడం పారపటిగా మారింది ని నిరుద్యోగులు అవేదన చెందుతున్నారు.

'వడ్డేపల్లి'ని కలిసిన ఆర్జీ-3 జీఎం

రామగిరి, జనవరి 16 : జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌ను సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించారు.

21 నుంచి గ్రామసభలు

అంతర్గాం, జనవరి 16 : కొత్త సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ నెల 21 నుంచి మండలంలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వాజిద్ అలీ తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆమోదంపై 21 నుంచి 23వ తేదీ వరకు మండలంలోని ఆయా పంచాయతీల పరిధిలో గ్రామ సభలు జరుగుతాయనీ, ఒక రోజు ముందుగానే గ్రామంలో డప్పు చాటింపు ఉంటుందనీ, ఈ గ్రామ సభలకు అందుబాటులో ఉండాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్జీ-3 జీఎం

రామగిరి, జనవరి 16 : సింగరేణి ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను గురువారం కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సింగరేణి సంస్థ నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేశారు.

నియామకంపై హర్షం

గోదావరిఖని, జనవరి 16 : సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) జనరల్ సెక్రటరీగా ఎన్నికైన ఏనుగు రవీందర్‌రెడ్డి ఎన్నికపై హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికకు సహకరించిన ఐఎన్‌టీయూసీ ఆల్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ జీ సంజీవరెడ్డి, తెలంగాణ కనీస వేతనాల కమిటీ బోర్డుచైర్మన్ జనక్‌ప్రసాద్‌కు రవీందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ గురువారం పట్టణంలో జనక్ ప్రసాద్‌ను కలిసి శాలువాతో సన్మానించారు.

టీబీ వ్యాధిపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్, జనవరి 16 : మండలంలోని మంగపేట, వెన్నంపల్లి గ్రామాల్లో గురువారం టీబీ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. టీబీ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, వచ్చిన వ్యాధిని నయం చేసుకునేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మందులు ఎలా వాడాలి అనే విషయాలను గ్రామస్తులకు తెలిపారు. అనంతరం తెమడ పరీక్షల కోసం గ్రామస్తుల వద్ద శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్ వైజర్ శ్రీనివాస్, హెచ్‌ఈవో అరెల్లి లక్ష్మణ్, సిబ్బంది అమృత భవాని, శైలజ ఉన్నారు.

నూతన రేషన్ కార్డుల కోసం సర్వే

మంథని, జనవరి 16 : నూతన రేషన్ కార్డుల కోసం మున్సిపల్ అధికారులు గురువారం సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 26న అర్హులైన లబ్ధిదారుల్లో పలువురికి నూతన రేషన్ కార్డు పత్రాలను అందజేయనుండగా, అర్హులైన లబ్ధిదారుల కోసం అధికారులు సర్వే నిర్వహించారు. ఈ సర్వే ప్రక్రియను మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి, కమిషనర్ మనోహర్ పరిశీలించడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

జూలపల్లి, జనవరి 16 : జూలపల్లిలోని ఎస్సీకాలనీలో గురువారం మానుమండ్ల లింగయ్య జ్ఞాపకార్థం చిన్నారులకు ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గెలుపొందిన వారికి పెన్నులు, నోట్ పుస్తకాలు బహుమతులుగా అందజేశారు. అలాగే పెద్దాపూర్‌లోని కుర్మపల్లెలో కల్లెపెల్లి నవీన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, మొదటి స్థానంలో నిలిచిన బొజ్జ లాస్య, రెండో స్థానంలో లావణ్య, మూడోస్థానంలో దివ్యకు బహుమతులు అందజేసి, అభినందించారు. నాయకులు మానుమండ్ల శ్రీనివాస్, మానుమండ్ల సంపత్, నెరువట్ల కిష్టయ్య, మానుమండ్ల భూమయ్య, మహేందర్, నిర్వాహకులు మొదుంపెల్లి అజేయ్, మనోజ్ పాల్గొన్నారు.

18న అర్హుల జాబితాను ప్రదర్శించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముత్తారం : వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముత్తారం, జనవరి 16 : ఈ నెల 26 నుంచి ప్రభుత్వం చేపట్టనున్న 4 పథకాలకు సంబంధించి పంచాయతీల్లో ఈ నెల 18న అర్హుల జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. రేషన్‌కార్డ్, రైతు భరోసా సర్వేలను పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శనివారం ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతు భరో సా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ యోగ్యం కాని, భూములను మాత్రమే రైతు భరోసా జాబితా నుంచి తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. రాళ్లు ఉన్న భూములు, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు, నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు భూములు, రోడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలన్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతి ఇంటికెళ్లి కుటుంబ స్థితిగతులను పరిశీలించి, అర్హులకు రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలకు, గర్భిణులకు అందించే ఆహారంలో నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు పిల్లల ఎత్తు బరువులను కొలవాలని, పిల్లలు అధిక సంఖ్యలో అంగన్‌వాడీకి వచ్చేలా చూడాలని సూచించారు. దీనికి ముందు మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీవో కళింధిని మండలంలో జరుగుతున్న సర్వే పక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో సురేశ్, వ్యవసాయాధికారి అనూష, ఎంపీవో గోవర్ధన్, ఆర్ఐలు రాజబాబు, శ్రీధర్, కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో సర్వే పరిశీలన..

కోల్‌సిటీ, జనవరి 16: రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సూపర్‌చెక్ ప్రారంభమైంది. ఈ మేరకు గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ 38వ డివిజన్ ఇందిరానగర్‌లో జరుగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ నెల 21, 22 తేదీల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి, అనంతరం 50 డివిజన్లలో నిర్వహించే వార్డు సభలో లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించి, ఆయా పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆమె వెంట నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు, రెవెన్యూ సూపరింటెండెంట్ ఆంజనేయులు, ఆర్ఐ శంకర్ రావు తదితరులున్నారు.

కాల్వశ్రీరాంపూర్, జనవరి 16 : ప్రభుత్వం చేపట్టిన నాలుగు పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను శనివారం నుంచి అన్ని జీపీల్లో ప్రదర్శించాలని అధికారులను కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కాల్వశ్రీరాంపూర్ మంగపేటలో జరుగుతున్న రేషన్‌కార్డు, రైతు భరోసా సర్వేను కలెక్టర్ శ్రీహర్ష పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న అర్హుల ఎంపిక ప్రక్రియ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల ప్రత్యేకాధికారి, డీసీవో శ్రీమాల, తహసీల్దార్ వకీల్, ఎంపీడీవో రామ్మోహనా చారి ఉన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే

సుల్తానాబాద్, జనవరి 16 : సుల్తానాబాద్ పట్టణాభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాని, ఇప్పటికే రూ. 15 కోట్లతో డ్రైనేజీ, రోడ్లతో పాటు పలు అభివృద్ధి పనులను చేస్తున్నామని, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ప్యాకేజీ -8 ద్వారా టీయూఎఫ్ఐడీసీ నుంచి రూ. 38 లక్షలతో నిర్మించబోయే నాలుగు సీసీ రోడ్లు, స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతున్నామనీ, కాంట్రాక్టర్లు ఎలాంటి అవినితికి తావు లేకుండా నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు సాయిరి మహేందర్, డీ దామోదర్‌రావు, ముస్త్యాల రవీందర్, వేగోళం అబ్బయ్యగౌడ్, తిరుపతి, అమిరిశెట్టి రాజలింగం, రఫీక్, నీలయ్య, రాజేందర్, కుమార్ కిశోర్, ఎండీ అమీనొద్దీన్, రవీందర్ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 16 : స్థానిక 14వ డివిజన్ చైతన్యపురి కాలనీకిచెందిన నిరుపేద విద్యార్థి తప్పెట్ల సౌజన్యకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ గురువారం రూ. 7వేల ఆర్థిక సాయం, 50 కిలోల బియ్యం అందజేసింది. విద్యార్థి తండ్రి కొంత కాలంగా డయాలిస్‌తో మంచానికి పరిమితం కాగా, ఇటీవల తల్లి అనారోగ్యంతో మృతి చెందింది. తమ్ముడు నడవలేని స్థితిలో ఉండడం సౌజన్య లాసెట్ ప్రవేశ పరీక్షలో మంచిర్యాంకుతో ఉస్మానియా యూనివర్సిటీలో సీటు లభించినప్పటికీ ఆర్థిక పరిస్థితులతో కళాశాలకు వెళ్లలేక పడుతున్న ఇబ్బందులతో వీహెచ్ఆర్ ఫౌండర్ హరీశ్‌రెడ్డి విద్యార్థికి అండగా, నిలిచి ఫౌండేషన్ సభ్యులతో విద్యార్థి తల్లి పెద్దకర్మకు బియ్యం, నగదు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు, కోలాట కళాబృందం కళాకారులు ఉన్నారు.

సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జడ్పీ సీఈవో

ఓదెల, జనవరి 16 : ఈ నెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం అమలు పర్చనున్న నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికపై జరుగుతున్న సర్వేను జడ్పీ సీఈవో, మండల ప్రత్యేకాధికారి నరేందర్ గురువారం పరిశీలించారు. పొత్కపల్లి గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లపై జరుగుతున్న సర్వే తీరును అధికారులుతో మాట్లాడి తెలుసుకున్నారు. సర్వే పకడ్బందీగా జరగాలని సూచనలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చేశారు. ఇక్కడ తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి, వ్యవసాయాధికారి భాస్కర్ ఉన్నారు.

కొలనూర్‌లో ఆటల పోటీలు

విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న నాయకులు

ఓదెల, జనవరి 16 : స్వామి వివేకానంద 162వ జయంతి పురస్కరించుకొని వీక్లీ సెలబ్రేషన్‌లో భాగంగా గురువారం కొలనూర్‌లో నెహ్రూ యువ కేంద్రం, రాణా ప్రతాప్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిజికల్ ఫిట్నెస్ డే సందర్భంగా వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించారు. ఇందులో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అంతకు ముందు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కారెంగుల శ్రీనివాస్, యువజన వలంటరీ రేషవేణి మహేశ్, బైరి సంతోష్‌గౌడ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

జ్యోతినగర్, జనవరి 16 : మంచిర్యాల్ జిల్లా మందమర్రిలోని రామకాలనీకి చెందిన మల్లేశ్ అనే బాధిత కుటుంబానికి ఎన్టీపీసీకి చెందిన శ్రీ సీతారామ సేవాసమితి సభ్యులు నిత్యావసర సరుకులతో చేయూతనందించారు. బాధితుడు మల్లేశ్‌కు ఐదునెలల క్రితం జరిగిన ప్రమాదంతో స్పైనల్‌కార్డు ఆపరేషన్‌తో లక్షల్లో ఖర్చుతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొవడంతో సీతారామ సేవాసమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ స్పందించి, సోషల్ మీడియా ద్వారా దాతలను కోరగా వచ్చిన విరాళాలతో గురువారం మందమర్రిలోని బాధితుడి ఇంటికెళ్లి 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, బాధితుడి మెడకు బాడీ మసాజ్ మిషన్‌ను అందజేశారు. ఇక్కడ సేవాసమితి సభ్యులు కంది సుజాత, కొండు రామాదేవి, తదితరులు ఉన్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొని వృద్ధురాలు మృతి

మంథని, జనవరి 16 : కాలినడకన వెళ్తున్న ఓ వృద్ధురాలిని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా మంథనిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సూరయ్యపల్లికి చెందిన తాటి కమల (62) కూరగాయల కోసం మంథనికి వచ్చింది. కూరగాయలను కొనుగోలు చేసి, తిరిగి కాలినడకన ఇంటికి వెళ్తుండగా, బ్రిడ్జి వద్ద బైక్‌పై వెళ్తున్న రంజిత్ అనే యువకుడు వెనుకనుంచి బలంగా ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో కమలకు తీవ్ర గాయాలు కాగా, ఆమెను కరీంనగర్‌లోని దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. కమల బంధువుల ఫిర్యాదు మేరకు.. ఆయనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఐఎన్‌టీయూసీ దుష్ప్రచారం ఆపాలి

రామగిరి జనవరి 16 : సెంటనరీకాలనీలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆర్జీ -3 డివిజన్ జనరల్ బాడీ సమావేశం గురువారం నిర్వహించారు. డివిజన్ నాయకులు పీ రాజనర్సు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడారు. రామగుండం రీజియన్ ఆర్జీ-3 డివిజన్ నాయకత్వంపై అవినీతి ఆరోపణలు చేస్తున్న ఐఎన్‌టీయూసీ వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఈ నరేశ్, ప్రధాన కార్యదర్శి బీ అశోక్, నాయకులు జీ నర్సయ్య, పులిపాక రమేశ్, మొండయ్య జై లింగయ్య, రాములు, రాజమౌళి, అనిల్, ఎం పద్మ, పీ లక్ష్మి, పీ శ్రీనివాస్, ఆర్ రాధ, పీ రవి, శ్రీనివాస్ గౌడ్, ఆర్ మోహన్, ఎన్ సత్తి పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి వీహెచ్ఆర్ చేయూత

కోల్‌సిటీ, జనవరి 16: స్థానిక చైతన్యపురి కాలనీకి చెందిన తప్పెట్ల సౌజన్య పేద విద్యార్థినికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ చేయూత అందించింది. సౌజన్య తల్లి కమల అనారోగ్యంతో ఆకస్మాత్తుగా మృతి చెందగా, కొంత కాలం నుంచి తండ్రి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచాన పడ్డారు. ఇంతకాలం కుటుంబాన్ని పోషిస్తూ వస్తున్న కమల అనారోగ్యం బారిన పడి అకాల మృతి చెందగా, కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. కాగా, సౌజన్య పీజీ పూర్తి చేసి న్యాయవాది ప్రవేశ పరీక్ష రాసి, ఉస్మానియా యూనివర్సిటీలో సీటు సంపాదించింది. కుటుంబ పరిస్థితుల కారణంగా, కోలాట కళాబృందంతో కలిసి సౌజన్య ప్రదర్శనలు ఇస్తూ వచ్చిన మొత్తంతో లాసెట్‌లో మంచి ర్యాంకు సాధించింది. ఐతే కళాశాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో కళాబృందం సభ్యులు వీహెచ్ఆర్ ఫౌండేషన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనితో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హరీశ్ రెడ్డి స్పందించి సౌజన్య తల్లి పెద్ద కర్మ కోసం 50 కిలోల బియ్యం, రూ. 7 వేల ఆర్థిక సాయం పంపించారు. ఈ మేరకు గురువారం ఫౌండేషన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కళాకారులు సౌజన్య కుటుంబ సభ్యులకు అందజే

21న మాదిగ, మాదిగ ఉపకులాల సన్నాహక సభ

సుల్తానాబాద్, జనవరి 16 : ఎస్సీ షెడ్యూ ల్ కులాల వర్గీకరణ బిల్లును సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ, తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండా థామస్‌మాదిగ అన్నారు. గురువారం స్థానిక ఐబీ గెస్ట్‌హౌస్‌లో ముఖ్య కార్యకర్తల సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ మాదిగ మాట్లాడుతూ, వేల గొంతులు, లక్ష డప్పులతో హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే సభను విజయవంతం చేసేందుకు ఈ నెల 21న పెద్దపల్లిలో మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులతో సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారనీ, ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి నాయకులతో పాటు, డప్పు తీసుకుని రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్పీ మండలాధ్యక్షుడు కనకం శంకర్, అట్టూరి గంగారం, ఎనగందుల నాంపెల్లి, సంకెనపల్లి లక్ష్మణ్, కల్వల రాజు, ఆంజయ్య, తిప్పారపు లక్ష్మణ్, ప్రవీణ్, శ్రీనివాస్ ఉన్నారు.

పండుగ పూట కుక్కల దాడి



కుక్క దాడిలో గాయపడిన బాధితులు

- ఖనిలో వీరంగం
- పదుల సంఖ్యలో దవఖానపాలు

కోల్‌సిటీ, జనవరి 16 : పండుగ పూట గోదావరిఖనిలో కుక్కల దాడి హడలెత్తిస్తున్నది. మూడు రోజులుగా జనాలను భయకంపితులను చేస్తున్నది. ఎక్కడి నుంచి వచ్చిందో.. ఏమైందో తెలియదు కానీ.. పిచ్చి పట్టిన ఆ శునకం గోదావరిఖనిలోని పలు డివిజన్లలో సంచరిస్తూ దారి వెంట వెళ్తున్న వారి పై హఠాత్తుగా విరుచుకపడుతున్నది. దీంతో ఇప్పటికే పదుల సంఖ్యలో దవాఖానపాలైన ఈ సంఘటనపై రామగుండం నగర పాలక సంస్థ అధికారులు చోద్యం చూస్తుండడం విమర్శలకు తావిస్తున్నది. ఉదయం పూట వీధుల్లోకి విధులకు వచ్చే పారిశుద్య కార్మికులను సైతం తరుమున్నది. మూడు రోజుల కిందట గోదావరిఖని బాపూజీనగర్‌లో ఓ యువకుడి ము క్కును కొరికింది. దీంతో అతడి కుటుంబ సభ్యులు హుటాహుటినా కరీంనగర్ దవాఖానకు తరలించారు. ఈ సంఘటనతో మొదలైన ఆ శునకం దాడి ఇంకా కొనసాగుతూనే ఉంది. మరుసటి రోజునే స్థానిక మేకల మార్కెట్, కల్యాణ్‌నగర్, అడ్డగుంటపల్లిలో ప్రత్యక్షమైంది. రోడ్డుపై వెళ్తున్న వారి వెంట పడి మరి కరవడంతో దాదా పు ఐదుగురు గాయాల పాలై గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు వెళ్లి చికిత్స చే యించుకుంటున్నారు. దీంతో జనాలు బయటకు రావాలంటే జంకుతున్నారు. ఈ క్రమంలో గురువారం మళ్లీ అడ్డగుంటపల్లి కాలనీలో అదే శునకం బీభత్సం సృష్టించింది. ఆ వెంటనే 37వ డివిజన్ పరిధి సంతోష్‌నగర్‌లో మళ్లీ అలజడి చే సింది. ఆ కుక్క దాడిలో నలుగురు తీవ్రంగా గాయాల పాలయ్యారు. ఇక స్థానికులు ప్రాణాలకు తెగించి ఆ కుక్క భరతం పడుదామని పట్టుకునే ప్రయత్నం చేయగా, ఎవరికి చిక్కకుండా అక్కడ నుంచి మరో చోటకు వెళ్లిపోయింది. దీనితో అందరి దృష్టి ఆ శునకంపైనే పడింది. మూడు రోజులుగా నగరంలో అలజడి సృష్టిస్తున్న ఆ పిచ్చి కుక్క ఎక్కడ తిరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా నగర పాలక అధికారులు మాత్రం తమకేమి పట్టనట్టు చోద్యం చూడడం విస్మయానికి గురి చేస్తుంది.

దళారులను నమ్మి మోసపోవద్దు

పెద్దపల్లి, జనవరి 16 : ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో దళారులు పాత్ర ఉండదని, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులను గ్రామ, వార్డు సభల ద్వారా ప్రజల సమక్షంలో పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని వెల్లడించారు.

సామాన్య ప్రజల సొంత అవసరాలకు ఉచితంగా ఇసుక సంఘరా..

జిల్లాలోని సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకొని వెళ్లవచ్చని గురువారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నూతన ఇసుక పాలసీని జిల్లా స్థాయి సాండ్ కమిటీ అమోదించిందని తెలిపారు. ఈ నెల 16 నుంచి జిల్లాలో సామాన్య ప్రజలు తమ సొంత అవసరాలకు జిల్లాలోని 6 రీచ్‌ల నుంచి ఉచితంగా ఇసుక తీసుకోవచ్చని తెలిపారు.

ఎల్‌వోసీ అందజేత

ముత్తారం, జనవరి 16 : కేశనపల్లి గ్రామానికి చెందిన పాశం రాజమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ దవాఖానలో చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చుల కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, రూ. 2.50 లక్షల ఎల్వోసీ మంజూరైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి శ్రీధర్ బాబు దవాఖాన సహాయకుడు బాధితురాలి కుటుంబసభ్యులకు ఎల్‌వోసీ అందజేశారు.

దొంగల అరెస్టు

ఎలిగేడు, జనవరి 16 : ఎలిగేడు మండలం నారాయణపల్లిలో దొంగతనం చేసిన నలుగురు వ్యక్తులను గురువారం అరెస్ట్ చేసినట్లు జూలపల్లి పోలీసులు తెలిపారు. నారాయణపల్లికి చెందిన కొత్తిరెడ్డి వేమారెడ్డి, ఎలిగేడు వాసులు గంధం రవి, గ్యాజంగి లక్ష్మణ్, మడిగే అఖిల్‌సాయి కలిసి గతేడాది డిసెంబర్ 27న దొంగతనానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ధరణి స్వరూప పోలీసులకు ఫిర్యాదు చేసింది. వీరు తాగుడుకు బానిసై మద్యానికి డబ్బులు లేకపోవడంతో పథకం ప్రకారం.. ఇంటి వద్ద ఒంటరిగా ఉంటున్న 70 ఏండ్ల అట్టెపెల్లి లక్ష్మి మెడలోని బంగారు పుస్తెల తాడు దొంగిలించారు. బంగారు గొలుసును ఓ వ్యక్తి దగ్గర కుదువపెట్టి రూ. లక్ష తీసుకుని రూ. 20 వేల చొప్పుల పంచుకున్నారు. ఈ క్రమంలో మిగిలిన రూ. 20 వేలతో ఓ ఇంట్లో మందు పార్టీ చేసుకుంటుండగా, పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేశ్‌కుమార్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్‌కానిస్టేబుల్ శాంతయ్య, కానిస్టేబుల్ స్వామిని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి అభినందించి రివార్డు ప్రకటించారు.

ఉద్యోగుల క్వార్టర్స్‌ను సందర్శించిన జీఎం

క్వార్టర్ సందర్శనలో అధికారులతో మాట్లాడుతున్న జీఎం

గోదావరిఖని, జనవరి 16 : పట్టణంలోని ఐబీకాలనీ టీ2 సింగరేణి ఉద్యోగుల నివాస క్వార్టర్స్‌ను గురువారం సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఇదివరకు సదర్శనతో వచ్చిన ఫిర్యాదుల సమస్య కొంత ఆలస్యం జరిగిందని, త్వరలోనే సమస్యలను పరిష్కరించనున్నట్లు జీఎం పేర్కొన్నారు. కాలనీలో రోడ్డు మరమ్మతులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటికి శాశ్వత పరిష్కారం చేయాలని జీఎంకు కాలనీవాసులు విన్నపించారు. ఈ సందర్భంగా జీఎం గడువులోగా పనులు పూర్తి చేయాలని సివిల్ అధికారులను ఆదేశించారు. ఇక్కడ సివిల్ ఇంజినీర్ దుర్గప్రసాద్, సూపర్‌వైజర్ రాంచందర్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేశ్, అక్బర్ అలీ ఉన్నారు.